క్లుప్తంగా

బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందజేత



గుంటూరు మెడికల్: బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో 2024–25 సంవత్సరానికి విద్యార్థులకు పారితోషికం ప్రదానోత్సవం ఆదివారం స్థానిక బ్రాడీపేట లోని ఒకటోలైన్‌లోని బ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో నిర్వహించారు. సమితి అధ్యక్షుడు ఆర్.లక్ష్మీపతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత స్థానం పొందిన తరువాత సమితి వారికి సహాయ సహకారాలు అందజేయాలన్నారు. తద్వారా సుమారుగా 18 లక్షల రూపాయలను 250 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి తుళ్లూరు ప్రకాష్, సభ్యులు ఎ.సంజీవరావు, వినోద్ కిరణ్, వెంకటకృష్ణ, మంగాదేవి, కోశాధికారి ఓ.బాలకృష్ణ ,సహాయ కార్యదర్శి, శ్రీనాథ్, కోదండ రామారావు, పి.మురళి, సీతారమేష్, పాండురంగారావు, ఆదిరాజు శ్రీధర్ పాల్గొన్నారు.

నొప్పుల నివారణలో ఫిజియోథెరపి కీలక పాత్ర

గుంటూరు మెడికల్: వైద్యరంగంలో చికిత్స అనంతరం రోగుల పూర్తి స్వస్థతలో ఫిజియోథెరపికి ప్రత్యేక స్థానం ఉందని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మల్లెల దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఫిజియోథెరపీ అభ్యసించే విద్యార్థులు ప్రత్యేక శిక్షణ ద్వారా నైపుణ్యతలు సంపాదించుకోవాలని చెప్పారు. స్థానిక ఆర్టీసీ కాలనీ హారిక కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపిలో ఆదివారం 'ప్రపంచ ఫిజియోథెరపీ డే' ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్ పర్సన్ మహీనా షేక్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుభాని షేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు పొందిన అనంతరం ఫిజియోథెరపి విద్యకు మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హరికృష్ణ, అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, ఇమ్రాన్ ఖాన్, దయాకర్, ఏడుకొండలు, మొయిజుద్దీన్, శిరీష, మృదుల, సైదాబీ, శామ్యూల్ పాల్గొన్నారు.

శమంతకోపాఖ్యానంపై ఆధ్యాత్మిక ప్రవచనం

నగరంపాలెం: వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం బృందావన్‌గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శమంతకోపాఖ్యానంపై ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు సిహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

వరద బాధితులకు పూర్వ విద్యార్థులు బాసట

నగరంపాలెం: వరద బాధితులకు గుంటూరు పట్టాభిపురం కమిటీ ఉన్నత పాఠశాల(1987) పదో తరగతి విద్యార్థులు బాసటగా నిలిచారు. వేమూరులోని కృష్ణానది ఒడ్డునున్న అన్నవరం లంక గ్రామం లోతట్టు ప్రాంతాల్లోని గ్రామస్తులకు రెండు వారాలకు సరిపడే నిత్యావసరాలు ఆదివారం అందించారు. పట్టాభిపురం కమిటీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షురాలు బీవీ లక్ష్మి, కుర్రా రామారావు, మహమ్మద్‌అప్సర్, సుబ్బారావు, నారాయణ రెడ్డి, చుండు నారాయణ, సత్యవతి, లక్ష్మీకాంతం, ఆళ్ల వెంకట్రావు, మనోహర్, మూర్తి, అంజని, స్వరూపరాణి, శారదా పాల్గొన్నారు.

మధుమేహ బాధితులు న్యూరోపతిని అశ్రద్ధ చేయకూడదు

గుంటూరు మెడికల్: మధుమేహ బాధితులలో రక్తంలో షుగర్ శాతం ఎక్కువ కాలం అధికంగా ఉండటం వల్ల నాడీ కణజాలం జీవన క్రియలలో అనేక అసాధారణ మార్పులు చోటు చేసుకుంటాయని ఎస్‌హెచ్‌ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ తాతా సేవ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట లోని ఎస్‌హెచ్‌ఓ మీటింగ్ హాల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయ రెడ్డి, పోర్టర్ అండ్ గాంబిల్ ప్రతినిధి బి.అజయ్ కాంత్, ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి.నిర్మలరాణి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, డైరెక్టర్ ఉప్పల సాంబశివరావు, సభ్యులు సిహెచ్ శివాజీ, ఎం.రామారావు పాల్గొన్నారు.

రైతులను, పేదలను ఆదుకోవాలి

లక్ష్మీపురం: అధిక వర్షాలకు నష్టపోయిన రైతులు, ఇతర పేదలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. స్థానిక బ్రాడీపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు సరఫరా చేయాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగుమందులు అందించాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు ఈమని అప్పారావు, ఎస్.భావన్నారాయణ, ఎం.రవి, కె.నళీకాంత్, బి.వెంకటేశ్వర్లు, బెర్రగాని శ్రీనివాసరావు, కె.అజయ్‌కుమార్, ఎల్.అరుణ పాల్గొన్నారు.

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా

- వాడవాడలా వినాయక చవితి వేడుకలు
- ప్రతిష్ఠించిన విగ్రహాలకు పూజలు

నగరంపాలెం: గుంటూరు నగర, శివార్లల్లో శనివారం వినాయక చవితి వైభవంగా నిర్వహించారు. ఇంటింటా, బహుళ అంతస్తుల్లో గణనాథుడ్ని కొలువు తీర్చి భక్తితో పూజించారు. ప్రధాన వీధులు మొదలుకుని గల్లీలోనూ గణేష్ మండపాలను లెక్కకు మించి ఏర్పాటు చేసి భక్తిని చాటుకున్నారు. పెద్ద పందిళ్లల్లో సుమారు 14 అడుగులకు పై ఎత్తున్న భారీ గణనాథులను కొలువు తీర్చారు. లక్ష్మీపురం, ఆర్అగ్రహారం, అరండల్‌పేట, స్తంభాలగరువు, బ్రాడీపేట, సంగడిగుంట, పాతగుంటూరు, లాలాపేట, శ్రీనివాసరావుపేట తదితర ఏరియాల్లో వినాయకుడు ప్రతిమలు నెలకొల్పారు. ఎక్కువగా మట్టితో చేసిన గణనాథులను ఏర్పాటునకు నగర వాసులు మొగ్గుచూపారు. ఇక ఆలయాల్లో గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు జరిగాయి.

- బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వినాయక చవితి వేడుకలు జరగ్గా, ఆలయ ప్రధాన పూజారి మాధవస్వామి, బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో ధార్మిక ప్రాంగణంలో చవితి వేడుకలు నిర్వహించారు.
- జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో వినాయక చవితి పూజలు శాస్త్రోక్తంగా చేపట్టారు. వేద పండితుల సమక్షంలో వినాయక ప్రతిమకు పూజలు జరిగాయి. జిల్లా ఏఎస్పీ (ఏఆర్) హనుమంత్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా పోలీసులకు వినాయకచవితి ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. ఎంటీ సెక్షన్ ఆర్ఐ శ్రీహరి రెడ్డి, సీనియర్ మెకానిక్ హెచ్‌సీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- ఎంకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డినగర్ శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో వినాయక చవితి వేడుకలు జరగ్గా, చంద్రశేఖర్‌శర్మ, శివకుమార్‌శర్మలు విశేషంగా జరిపారు.
- జిల్లా కోర్టు ఆవరణలో వినాయక చవితి వేడుకలు జరగ్గా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్థసారథి హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజోన్నల బ్రహ్మారెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.
- రామనామక్షేత్రం రెండో వీధిలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి మందిరంలో వినాయక చవితి వేడుకలు జరగ్గా, మేయర్ కావటి మనోహర్‌నాయుడు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఖాజామొహిద్దీన్, లక్ష్మీశెట్టి హరి, గుమ్మడి సాయి, ఇండ్ల రఘు, పసుపులేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో వినాయకుడికి పూజలు చేస్తున్న పూజలు



కేవీపీ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు

ఘనంగా వినాయక చవితి వేడుకలు

నెహ్రూ నగర్: 21వ డివిజన్ కార్పొరేటర్ కాండ్రకుంట గురవయ్య ఆధ్వర్యంలో కేవీపీ కాలనీ 1/10వ లైన్‌లో సింహం మీద ఆసీనుడైన మహాగణపతి ప్రతిమను ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు జరుగుతాయని గురవయ్య పేర్కొన్నారు.

గణపతికి విశేష అభిషేకాలు

నగరంపాలెం: స్థానిక సంపత్‌నగర్‌లోని హరిసన్నిధి ఆధ్యాత్మిక సేవా సంస్థ ప్రాంగణంలో శనివారం వినాయక చవితి పండుగ సందర్భంగా విశేష హోమాలు నిర్వహించారు. కోట నాగరాజశర్మ అవధాని యాగశాలలో తెల్లవారుజాము నుంచి గణపతికి విశేష అభిషేకాలు, గణపతి హోమం, లక్ష్మీ హోమం వేదోక్తంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం హోమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు హాజరై, తీర్థ ప్రసాదాలు స్వీకరించి గణపతి అనుగ్రహం పొందాలని అన్నారు.



రామానామక్షేత్రంలో మేయర్ పూజలు



గుంటూరుతోటలో పూజలు..

బీజేపీ జిల్లా కార్యాలయంలో...

గుంటూరు మెడికల్: గుంటూరు లాల్‌పురం రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా శనివారం గణపతి పూజ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్, నాయకులు భీమినేని చంద్రశేఖర్, చరకా కుమార్ గౌడ్, పి. అనంతపద్మనాభ రావు, కె.బ్రహ్మయ్య, నడ్డి నాగమల్లేశ్వరి యాదవ్, ప్రతాప ప్రసాద్, శోభన్ బాబు, సిద్దే సురేష్, శివరామకష్ణ, నాగ సాయి, రాజా అజయ్ కష్ణ, భాష,నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మల్లికార్జునపేటలో..

గుంటూరు ఎడ్యుకేషన్: మల్లికార్జునపేటలోని గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన పందిట్లో కొలువుదీరిన గణనాథునికి భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో వినాయకవ్రతం ఆచరించారు.

- మల్లారెడ్డినగర్‌లోని సీతారామ్ ఒలంపిక్ టవర్స్‌లో వరుసగా నాలుగో ఏడాది చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



జిల్లా కోర్టు వద్ద పూజల్లో..



ధార్మిక ప్రాంగణంలో..



మల్లికార్జునపేట శివాలయం వద్ద కొలువైన గణనాథుడు

మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ

కొరిటెపాడు(గుంటూరు): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టాభిపురంలోని బజరంగ్ కార్యాలయం ఆవరణలో శనివారం మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినానికి, ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని, దాన్ని మన పూర్వీకులు సంవత్సరాల క్రితమే సంప్రదాయంగా అందించారని తెలిపారు. గణేశుని పూజా విధానంలో అనేక ఆయుర్వేద నియమాలు, ఆరోగ్య సూత్రాలు, పలు రకాల వ్యాధులకు ముందు జాగ్రత్తలు నిక్షిప్తమై ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలంతా మట్టి గణపతి ప్రతిమను పూజించడం ద్వారా పండుగ మరింత శోభామానంగా విరాజిల్లుతుందని చెప్పారు. దీంతో ప్రకృతి పూజా ద్రవ్యాలు, సంబరాలతో సంపూర్ణ పర్యావరణ రహితంగా మారుతుందని వివరించారు. కార్యక్రమంలో బజరంగ్ అర్బన్ డైరెక్టర్లు సిద్దినేని శ్రీనివాసరావు, సమీర్‌నందన్, జి.సుబ్బారావు, ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



వినాయక విగ్రహానికి నమస్కరిస్తున్న అంబటి మురళీకృష్ణ

విద్య, పర్యావరణ రంగాల్లో పని చేయాలి

ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

గుంటూరు ఎడ్యుకేషన్: సమాజంలో శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి కోసం కృషి చేస్తున్న జనవిజ్ఞానవేదిక విద్య, పర్యావరణ రంగాల్లోనూ పని చేయాలని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు సూచించారు. బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక 17వ వార్షిక సమావేశాల సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ప్రథమ్ సర్వే ప్రకారం మన రాష్ట్రం వెనుకబడి ఉందని, దీనిని మార్చేందుకు సమష్టిగా పని చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ఒక బడిని మంచి బడిగా తీర్చిదిద్దాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ద్వారానే ఇది సాకారమవుతుందని వివరించారు. పర్యావరణ సమస్యలపై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎ.సత్యనారాయణప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనాధోరణి పెరిగే విధంగా జనవిజ్ఞానవేదిక ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి కేంద్రీకృతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురించి వివరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు టి.జాన్ బాబు, ప్రతినిధులు జి.వెంకట్రావు, షేక్ అహ్మద్ హుస్సేన్, టీఆర్ రమేష్, ఇ.అనిల్‌కుమార్, ఆర్.స్వాతి, ఇ.రాధ, వీవీకే సురేష్, ఎస్ఎం సుభానీ, శంకర్‌సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

ఐకానిక్ అవార్డులు అందుకున్న సీతారామయ్య స్కూల్ టీచర్లు



అవార్డులు అందుకున్న వారితో పాటిబండ్ల విష్ణువర్ధన్, కన్న మాస్టారు. కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు టీచర్స్– లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాన్ ఇండియా ఐకానిక్ అవార్డులను అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అమరావతి రోడ్డులోని నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపాల్ కర్లపూడి పార్వతీదేవి, హైకోర్టు న్యాయవాది రజిని, హోప్‌విన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మెహర్ షమా సుల్తానా చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో కన్న విద్యాసంస్థల డైరెక్టర్ కన్న మాస్టారు, పాఠశాల డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, కో–ఆర్డినేటర్ డి.దుర్గాశ్యామ్ పాల్గొన్నారు.

భానుమతి చిరస్మరణీయురాలు

లక్ష్మీపురం: చలన చిత్ర రంగంలో సాహిత్యంలో తనదైన ముద్ర వేసిన భానుమతీ రామకృష్ణ బహుముఖ ప్రజ్ఞాశాలి అని విలక్షణ వ్యక్తిత్వం ఆమె సొంతమని, అవగాహన, మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ నటి, రచయిత్రి భానుమతి శతజయంతి కార్యక్రమం జరిగింది. రచయిత పింగళి భాగ్యలక్ష్మి., మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి, గాయనీ టీచర్ అనూరాధ పాల్గొన్నారు.



భానుమతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డులు ప్రదానం



గుంటూరు మెడికల్: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోరంట్లలోని కెనడీ నెక్స్ట్ జెన్ ఇంటర్‌నేషనల్ స్కూలులో ఆదివారం 'పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డ్స్–2024' ప్రదానోత్సవం నిర్వహించారు. హోప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తానా ముఖ్య అతిథిగా పాల్గొని టీచర్స్‌కు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు రామనాథం అనిల్ కుమార్, హైకోర్టు లాయర్ డాక్టర్ కన్న రజిని, బి.పార్వతి నాయుడు, కన్న స్కూల్ అధినేత కన్న మాస్టర్, డైరెక్టర్ అనిల్, మానసిక వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, ఇండో అమెరికన్ డాక్టర్ చాగంటి సుబ్బారావు, పాటిబండ్ల విష్ణువర్ధన్, ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు, గిరిధర్ పాల్గొన్నారు.

నేడు ఫిర్యాదుల స్వీకరణ

నెహ్రూ నగర్: గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించనున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు. ప్రజలు స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని కోరారు.

యువతిని వేధిస్తున్న యువకుడుపై కేసు

పట్నంబజారు: యువతిని వేధింపులకు గురి చేస్తున్న యువకుడిపై కేసు నమోదు అయింది. పట్టాభిపురం పోలీసులు తెలిపిన వివరాలు.. శ్యామలనగర్ లో నివాసం ఉండే యువతికి బీటెక్ చదువుతున్న సమయంలో నగరంపాలేనికి చెందిన నిమ్మకాయల శ్రీనివాస్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. ప్రస్తుతం చదువు పూర్తి చేసుకుని హైదరాబాదులో ఉద్యోగం చేస్తోంది. ఈ క్రమంలో శ్రీనివాస్ కుమార్ నిత్యం ఆమెని వెంటపడుతూ వేధింపులు గురి చేయడంతో పాటు, పెళ్లి చేసుకోవాలంటూ ఇబ్బందులు గురి చేశాడు. ఇటీవల కాలంలో ఆమె చేయిపట్టుకుని అమర్యాదగా ప్రవర్తించడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చవితి పందిళ్లు పరిశీలించిన ఎస్పీ సతీష్‌కుమార్

పట్నంబజారు: వినాయక చవితిని పురస్కరించుకుని గుంటూరు నగరంలో ఏర్పాటు చేసిన చవితి పందిళ్లను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వద్దెరగూడెం, లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంపత్‌నగర్ ప్రాంతాల్లో కాలినడకన తిరుగుతూ పందిళ్ల నిర్వాహకులతో మాట్లాడారు. చవితి పందిళ్ల వద్ద పోలీసు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నిమజ్జనం రోజున ఆయా స్టేషన్ల పరిధిలో అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కమిటీ నిర్వాహకులు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు పాటించాలని, నిత్యం రాత్రి వేళలో పందిరి వద్ద కచ్చితంగా ఒక వ్యక్తి కాపలా ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట సీఐలు మధుసూదనరావు, శివప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్ కుమార్

వరద బాధితులకు అండగా ఐఎంఏ

40 వాటర్ ప్రెషర్ పంపులు అందించిన వైద్యులు

గుంటూరు మెడికల్: విజయవాడ వరద ప్రభావిత బాధితులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ అండగా నిలిచింది. నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.13 లక్షల విరాళం అందించారు. తాజాగా ఇళ్లలో పేరుకుపోయిన బురద తొలగించేందుకు అవసరమైన 40 వాటర్ ప్రెషర్ మెషీన్లను అగ్నిమాపక శాఖకు అందించి మేము సైతం అంటూ గుంటూరు వైద్యులు అండగా నిలిచారు. శనివారం గుంటూరులోని గుంటూరు మెడికల్ హాలు నుంచి మెషిన్‌లను లారీలలో విజయవాడ లోని అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయానికి తరలించారు. అక్కడ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్‌కు స్వయంగా ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ సెక్రటరీ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు మెడికల్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎంఏ ఏపీ అధ్యక్షుడు(ఎలక్ట్)డాక్టర్ గార్లపాటి నందకిషోర్, ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ సెక్రటరీ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కె. కృష్ణారెడ్డి , ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ నూతక్కి శ్రీనివాస్, డాక్టర్ వెలగా మహేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ నందకిషోర్, పక్కన డాక్టర్ నరేంద్రరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు

అలరించిన కూచిపూడి, జానపద నృత్యాలు

నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం కూచిపూడి, జానపద, కోలాట నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు సిహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీశారదానికేతన్ ఉన్నత పాఠశాల, కళాశాలకు చెందిన ముప్పై మంది విద్యార్థినులు ఏకదంతాయ వక్రతుండాయతో నృత్యాలు ప్రారంభించారు. అనంతరం కూచిపూడి నృత్యాలు, మయసభలోని దుర్యోధన, ఝాన్సీలక్ష్మీబాయి, ఛత్రపతిశివాజీ, రుద్రమదేవి ఏకపాత్రాభినయాలు, శ్రీనివాస కల్యాణం, మామా కూతురా జానపద నత్యాలు, శివపార్వతుల నృత్యం, తెలుగు రూప కాలు చక్కగా ప్రదర్శించారు. కార్యక్రమంలో శారదానికేతన్ కార్య నిర్వహణ అధికారి జి.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కోటిరత్నం, ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉషాకుమారి పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలు నిర్వహణ కమిటీ ఏర్పాటు

నగరంపాలెం: రానున్న దసరా నవరాత్రుల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అన్నారు. దసరా ఉత్సవాల నిర్వహణ కోసం ఆదివారం ఆర్.అగ్రహారం శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ఆవరణలో ఆర్య వైశ్య సంఘం ప్రముఖులు, పెద్దలు, పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణ కోసం కమిటీని ఎంపిక చేశామని, అందులో ఒక చైర్మన్, నలుగురు కన్వీనర్లు, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు ముగ్గురు, 46 మంది సభ్యులు ఉంటారని అన్నారు. దసరా నవరా త్రుల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలనేది ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కమిటీ తరఫున దేవస్థానానికి శాశ్వతంగా జనరేటర్, మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. క్రమంలో జనరేటర్ ఏర్పాటుకు విరాళంగా రూ.50 వేలను ఎమ్మెల్యే ప్రకటించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, ఆనంద్‌సాగర్(జనసేన), టీడీపీ నాయకులు కొనకళ్ల సత్యం, కొత్తూరు వెంకట్ పాల్గొన్నారు.

గరికపాటి రాజారావును ఆదర్శంగా తీసుకోవాలి

లక్ష్మీపురం: కళ కోసం కాదు ప్రజలకోసం అంటూ ప్రజా సమస్యలను కళారూపాలుగా తీర్చిదిద్దిన గరికపాటి రాజారావును ఆదర్శంగా తీసుకుని కృషి చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలంలో ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు సంస్మరణ సభ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షలు లూథర్‌పాల్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, వివిధ ప్రజాసంఘాల నాయకులు వై.నేతాజి, ఎం.రవి, దండా లక్ష్మీనారాయణ, ఎం.ఎ.చిష్టీ, ఎల్.అరుణ, బి.సుధాకిరణ్, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.



గరికపాటి చిత్రపటం వద్ద నివాళి